ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.15.01.2024 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో తెలంగాణా హైకోర్టు జారీచేసిన ఆదేశాలలో తాము జోక్యం చేసుకోలేమని, బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టు స్పష్టంచేసింది.
2. తెలంగాణా రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సుజయ్ పాల్ నియమితులయ్యారు.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపటి నుంచి సింగపూర్ , దావోస్ లలో పర్యటిస్తారు.
4. ఈ రోజు కనుమ పండుగను ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరుపుకుంటున్నారు.

--------------------------------

**ఫార్ములా-ఈ కారు రేసు….**

ఫార్ముల-ఈ కారు రేసు కేసులో హైకోర్టు జారీచేసిన ఆదేశాలలో తాము జోక్యం చేసుకోలేమని, బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై  సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనితో ,సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను ఉపసంహరించుకున్నట్లు, సిరిసిల్ల సిరిసిల్ల శాసనసభ్యులు  కె. తారక రామారావు తెలిపారు. ఫార్ముల ఈ కార్ రేస్ పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తారక రామారావు కోర్టులో సవాల్ చేశారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం హై కోర్టు ఆదేశాలలో తాము జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దీంతో క్వాష్ పిటిషన్ వెనక్కి తీసుకుంటున్నట్లు కేటీఆర్ తరఫు న్యాయవాదులు తెలిపారు.

**పీటీసీ**

----------------------------

**తెలంగాణ హైకోర్టు సీజే**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు  ప్రధాన న్యాయమూర్తి బదిలీ అయిన నేపథ్యంలో హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు ప్రధాన న్యాయమూర్తి గా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుజయ్‌పాల్ 1964 జూన్ 21న జన్మించారు. ఆయన ఎంఏ, ఎల్‌ఎల్‌బీ పూర్తిచేసి 1990లో

మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియామితులయ్యారు. ఆ తర్వాత 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజా ఉత్తర్వులతో తెలంగాణ హైకోర్టు తాత్కాలిక సీజే గా నియమితులయ్యారు.

**SDP**

-------------------------------

**సిఎం టూర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపటి నుంచి 19వ తేది వరకు సింగపూర్ లో, ఈనెల 20 నుంచి 22వ తేది వరకు స్విట్జర్లాండ్ దేశంలోని దావోస్ లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. సింగపూర్ లో ముఖ్యమంత్రి జరిపే సమావేశంలో వివిధ సంస్థలతో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే అంశంపై చర్చలు జరుపుతారు. సింగపూర్ లోని స్కిల్స్ వర్సిటితో ఒప్పందాలు కుదుర్చుకుంటారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో పాల్గొంటారు. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందాల పురోగతపై వివరాలు ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**DESK**

------------------------------

**కిషన్ రెడ్డి**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి  సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో జరుగుతున్న ఫ్యూచర్ మినరల్స్ ఫోరమ్ మంత్రుల స్థాయి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్' లో పాల్గొంటున్నారు. 'గొప్ప ఒప్పందాల దిశగా' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు లో, ఖనిజ వనరుల అభివృద్ధి పై వివిధ దేశాల మధ్య విస్తృత చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, వివిధ దేశాల గనుల శాఖ మంత్రులతో కిషన్ రెడ్డి ద్వైపాక్షిక సమావేశాల్లో కూడా పాల్గొంటారు. ఫలప్రదమైన చర్చల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖనిజ సంపద సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యంతో సౌదీ అరేబియా ప్రభుత్వం మూడేళ్లుగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. వివిధ దేశాల మంత్రులు, కంపెనీల CEO లు ఈ సదస్సులో ప్రసంగిస్తారు.

**(MSL)**

----------------------------

**సౌర విద్యుత్....**

రాజన్న సిరిసిల్ల జిల్లా  ముస్తాబాద్ మండలం నామాపూర్ శివారులోని పల్లగుట్టపై సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు కోసం స్థల  పరిశీలన చేసినట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా  డీఆర్డీవో శేషాద్రి తెలిపారు. 9 నుంచి 11 మెగావాట్ల సౌర శక్తి యూనిట్ కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

--------------------

**పరీక్షా పే చర్చ....**

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ముఖాముఖిలో పాల్గొనే జాతీయ వేదిక అయిన 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని సీహెచ్ త్రిలోక్య పాల్గొన్నారు. ఆహారం మనస్సు, శరీరానికి శక్తి , విజయం కోసం అనే అంశంపై త్రిలోక్య దిల్లీ లోని ఎన్సీఈఆర్టీ NCERT స్టూడియోలో నిన్న జరిగిన పరీక్షా పే చర్చా కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఎంపికైన ఇద్దరు విద్యార్థుల్లో త్రిలోక్య ఒకరు... కాగా ఈ సందర్భంగా త్రిలోక్య ఢిల్లీ నుంచి ఆకాశవాణి తో మాట్లాడుతూ ఈ పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొని దేశ ప్రధానిని కలిసుకునే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు..పరీక్ష సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రధానమంత్రి వివరించినట్లు త్రిలోక్య తెలిపారు.

**పిటిసి, మంచిర్యాల**

-----------------------

**కనుమ**

ఈ రోజు కనుమ పండుగను రెండు తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరుపుకుంటున్నారు. కనుమ ను పశువుల పండుగగా వ్యవహారిస్తారు. పంటలు

చేతికి అందడంలో తమకు సహాయపడిన పశు వులను  అందంగా అలంకరించి వాటిని పూజించడం ఆనవాయితీ.. పక్షులు కూడా రైతన్న నేస్తా కనుక వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ దీసే సంప్రదాయం కూడా ఉంది.తిరుమలలో ఈరోజు శ్రీ వేంకటేశ్వర  స్వామివారికి పారువేట ఉత్సవం  ఘనంగా నిర్వహిస్తారు.

డెస్క్

---------------------------

**నిర్మల్ జిల్లా**

పంచాయతీలలో గ్రామ సభలను, పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో నిన్న  కలెక్టర్ జూమ్ మీటింగ్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి  12 వేల రూపాయలు చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు.

**PTC**

---------------------

**వాహనాల వేలం....**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో స్వాధీనం చేసుకున్న వాహనాలు, రహదారులపై వదిలివేసిన వాహనాలు, సర్వీస్ లో లేని వాహనాలను, ఈనెల 18న వేలం వేయనున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉదయం 10 గంటలకు 54 వాహనాలను వేలం వేస్తామని తెలిపారు. ఇందులో 53 వాహనాలు, స్క్రాప్ లో, ఒక వాహనం కండీషన్ లో ఉన్నాయని పేర్కొన్నారు.

**రాజన్నసిరిసిల్లా**

-------------------------

**కోడిపందాలు అడ్డుకుంటున్న పోలీసులు**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో కోడిపందాలను పోలీసులు ఎక్కడికక్కడ అరికట్టారు. పందెం రాయుళ్ళను అదుపులోకి తీసుకుంటున్నారు. జిల్లాలోని చింతలమానేపల్లి మండలం రణవల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో కోడిపందాలు ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కౌటాల మండలం జనగామ గ్రామ సమీపంలో పోలీసులు మరో 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోడిపందాలు ఆడడం చట్టరీత్యా నేరమని ఎక్కడైనా అటువంటి కార్యక్రమాలు కొనసాగితే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

-------------------------

**హెచ్.ఎం.పి.వి**

హ్యూమన్ మెటాన్యూమో వైరస్ పై  ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి రజిత  పేర్కొ న్నారు. అయితే ప్రజలు వైరస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.  ఈ వైరస్ కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. . జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలు గల వారికి దూరంగా ఉండాలని, వ్యాధి నిరోధకశక్తి పెంపొందించుకోవాలని సూచించారు.

**పిటిసి,రాజన్నసిరిసిల్ల**

-------------------------------------

**ARREST**

CPI మావోయిస్టుల పేరుతో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి బెదిరింపు లేఖ రాసిన ముగ్గురు నిందితులను మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. ఈనెల 10వ తేదీన ..  జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్వగ్రామంలో మావోయిస్టు రాష్ట్ర కమిటీ లచ్చన్న దళం పేరు మీద గ్రామంలోని ఓ ఇంటికి లేఖను అతికించారు. లేఖలో జడ్చర్ల ఎమ్మెల్యే, ఆయన సోదరుడు, అనుచరులు పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే ప్రజా కోర్టులో శిక్ష

తప్పదని హెచ్చరిచారు...ఈ లేఖపై రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు అయింది.. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన జిల్లా పోలీసులు..రఫీక్,కుమ్మరి భగవంతు.. మహమ్మద్ అలీ అనే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జానకి తెలిపారు.

**STRINGER**

----------------------

**ARMY DAY**

సాయుధ బలగాలు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ రోజు సైనిక దినోత్సవం జరుపుకుంటున్నారు. ధైర్యం, సాహసం, అంకిత భావంతో సైనికులు మాతృభూమికి చేసిన సేవలను ఈ రోజు స్మరించుకుంటున్నారు. 1949లో జనరల్ కె.ఎం. కరియప్ప చివరి బ్రిటిష్ కమాండర్-ఇన్-చీఫ్ నుండి తొలి భారతీయ కమాండర్-ఇన్-చీఫ్‌గా భారత సైనిక అత్యున్నత బాధ్యతలు తీసుకున్న రోజుకు గుర్తుగా ఈ రోజు ఆర్మీ డే జరుపుకుంటారు.

**NSD**

--------------------

**ఆసిఫాబాద్ జిల్లా**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో జోరుగా కోడి పందాలు కొనసాగుతున్నాయి. కోడిపందాలకు అనుమతి లేని నేపథ్యంలో పోలీసులు ఎక్కడికి అక్కడ వాటిని అడ్డుకుంటున్నారు.

**PTC**

---------------------------------